తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ బుధవారం తెలంగాణ భవన్‌లో పార్టీ 2025 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరిస్తారు. తర్వాత తనను ఏసీబీ అధికారులు న్యాయవాదుల సమక్షంలోనే విచారణ జరపాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేయనున్నారు. గురువారం ఆయన ఏసీబీ విచారణకు హాజరు కానున్నారు.

సంపుటి 1 సంచిక :155. ఎడిటర్: దాస శ్రీనివాస్ ప్రచురణ: హైదరాబాద్ బుధవారం 08-01-2025 వెల: 5/రూ.

# హెచ్‌జీసీఎల్ ఆధ్వర్యంలో రేడియల్ రోడ్ల నిర్మాణం



## మెట్రో, ఎలివేటెడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్, జనవరి 7 (డైలీ రిపోర్ట్): ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్‌లో మెట్రో మార్గాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్‌లు) మార్చి నెలాఖరు లోపు పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకేసారి ప్రారంభమయ్యేలా చూసుకోవాలని, అధునాతన వసతులతో భారీ కూడలి ఏర్పాటు చేయాలని సూచించారు.

శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకేసారి ప్రారంభమయ్యేలా చూసుకోవాలని, అధునాతన వసతులతో భారీ కూడలి ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు ప్రతి పనికి నగరంలోకి రావాల్సిన అవసరం లేకుండా అన్నీ అక్కడే అందుబాటులో దొరికేలా కూడలిని అభివృద్ధి చేయాలని ఆదేశించారు. మూడు మెట్రోల డీపీఆర్‌లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది ఏప్రిల్ నెలాఖరుకు టెండర్లు పిలవాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై సీఎం మంగళవారం తన నివాసంలో పురపాలక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం- ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ), జేబీఎస్-శామీర్ పేట మెట్రో (22కి.మీ), ప్యారడైజ్ -మేడ్చల్ మెట్రో (23కి.మీ) మార్గాలకు సంబంధించిన భూసేకరణ వెంటనే పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు

- శామీర్‌పేట్-మేడ్చల్ మెట్రోల ప్రారంభ స్టేషన్ వద్ద భారీ కూడలి
- హెచ్‌జీసీఎల్ ఆధ్వర్యంలో రేడియల్ రోడ్ల నిర్మాణం: సీఎం రేవంత్‌రెడ్డి
- మెట్రో, ఎలివేటెడ్ కారిడార్లు
- రేడియల్ రోడ్లపై ఉన్నతాధికారులతో సమీక్ష



# అనంతగిరి తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలి

**అనంతగిరి,జనవరి7,(డైలీ రిపోర్ట్):**



వారసత్వంగా ఉన్న భూమిని కుటుంబ సభ్యులకు సమాచారం లేకుండా దొంగచాటున పట్టా చేసిన అనంతగిరి తహసిల్దార్ హిమబిందుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండలానికి చెందిన నెలకుర్తి ఉషారాణి కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణను కోరుతూ వినతిపత్రం అందజేశారు.వివరాలకు వెళితే మండల పరిధిలోని గొండ్రియాల గ్రామానికి చెందిన నెల్లూరి వీరయ్యకు కొడుకు,కూతురు ఉన్నారు వీరయ్య గత నాలుగు సంవత్సరాల క్రితం చనిపోగా తనపై ఉన్న 12 ఎకరాల భూమిని ఆరు ఎకరాలు కూతురికి వచ్చేటట్లు వీలునామా రాశారు.అట్టి భూమిని అన్న తనకు తెలియకుండా పట్టా చేసేందుకు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడనే విషయం తెలుసుకొని డిసెంబర్ 31 వ తారీఖున తన తండ్రి ఆస్తిలో నాకు వాటా ఉంటుందని తన ప్రమేయం లేకుండా తన తండ్రి ఆస్తిని ఎవరికి పట్టా చేయవద్దని అనంతగిరి తాసిల్దార్ కు ఫిర్యాదు అందజేశారు.కాగా జనవరి 02న సదురు తహసిల్దార్ హిమబిందు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్లు నెలకుర్తి ఉషారాణిని సభ్యులుగా చేర్చి తనకు ఎలాంటి సమాచారం లేకుండా దొంగతనంగా నెల్లూరు వీరయ్య కొడుకు కొడుకుకు పట్టా చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. లంచానికి లాలూచి పడి వారసురాలికి సమాచారం లేకుండా చేసిన పట్టాను రద్దుచేసి తండ్రి ఆస్తిని తనకు దక్కకుండా చేసిన తహసిల్దార్ హిమబిందుపై చట్టపరమైన చర్యలు తీసుకొని తన తండ్రి ఆస్తిని తనకు అప్పగించాలని ఆర్డీవో అనుకోరారు.

# ఘనంగా రంగనాథ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు



**అనంతగిరి , (డైలీ రిపోర్ట్) , జనవరి 07:**

మండల కేంద్రంలోని శ్రీ రఘునాథ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామికి మారి మలై విశేషం పారిసం సింహాసనపట్టుతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తీగల నరసింహారావు మాట్లాడుతూ ఈనెల 10వ తారీకు ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ రఘునాథ స్వామి ఆలయాలు ఉత్తర ద్వారంలో దర్శనం చేసుకుని భక్తుల అభిష్టాలను నెరవేర్చుకొని స్వామివారి అనుగ్రహం పొందాలనీ ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఈవో తుమ్మల చలపతి పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి ప్రత్యేక పూజలు





శంకర్‌పల్లి జనవరి 07:(డైలీ రిపోర్ట్):
శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మొదటి మాజీ స్పీకర్, శాసన మండలి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధన చారి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయిశివ మాజీ స్పీకర్ కు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ ని స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహిమగల 11వ శతాబ్దపు మరకత శివలింగాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. సమయం చూసుకొని కుటుంబ సభ్యులతో మళ్ళీ శివాలయానికి వస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి, గౌరవ అధ్యక్షులు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.